బాబాపై స్నేహానికి గుర్తు – బాబా సమానంగా అవ్వటం 18-1-92

అవ్యక్త దినోత్సవానికి అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బేహద్ తల్లి, తండ్రి ఎదురుగా బేహద్ పరివారం అంతా ఉంది. కేవలం ఈ సభయే కాదు, నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి పిల్లల యొక్క చిన్న బ్రాహ్మణపరివారం అతీతమైన మరియు ప్రియమైన పరివారం, అలౌకిక పరివారం, చిత్రంలో ఉంటూ విచిత్ర అమూల్య పరివారం ఎదురుగా ఉంది. బాప్‌దాదా అమృతవేళ నుండి పిల్లలందరి స్నేహం, బాబాని కలుసుకోవాలి, వరదానం తీసుకోవాలని మధురాతిమధురమైన ఆత్మికసంభాషణ వింటున్నారు. అందరి మనస్సులో స్నేహం యొక్క భావన మరియు సమానంగా అవ్వాలనే శ్రేష్టకామన యొక్క ఉత్సాహ ఉల్లాసాలను నలువైపుల చూసారు. ఈరోజు ఎక్కువమంది పిల్లల ఎదురుగా నెంబర్‌వన్ శ్రేష్టాత్మ అయిన బ్రహ్మ తల్లి, తండ్రి రూపంలో ప్రత్యక్షరూపంలో ఉన్నారు. అందరి మనస్సులో ఈరోజు విశేషంగా ప్రేమసాగరుడైన బాప్‌దాదా యొక్క ప్రేమస్వరూపం ప్రత్యక్షరూపంలో నయనాల ఎదురుగా ఉంది. నలువైపుల ఉన్న పిల్లలందరి స్నేహగీతాలు మరియు మనస్సు యొక్క పాటలు బాప్‌దాదా విన్నారు. ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా పిల్లలకు ఇదే వరదానం ఇస్తున్నారు - సదా ప్రతి సమయం, ప్రతి ఆత్మతో, ప్రతి పరిస్థితిలో స్నేహమూర్తి భవ! ఎప్పుడు కూడా మీ స్నేహమూర్తి, స్నేహ ముఖం, స్నేహవ్యవహారం, స్నేహ సంబంధ, సంపర్కాలను వదలవద్దు, మర్చిపోవద్దు. ఏ వ్యక్తి లేదా ప్రకృతి, మాయ ఎటువంటి వికారరూపం, జ్వాలారూపం ధరించి ఎదురుగా వచ్చినా కానీ ఆ వికార జ్వాలా రూపాన్ని సదా స్నేహమనే శీతలత ద్వారా పరివర్తన చేసుకుంటూ ఉండాలి. ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా స్నేహం ఇవ్వాలి, స్నేహం తీసుకోవాలి. సదా స్నేహదృష్టి, స్నేహవృత్తి, స్నేహమయ కృతి ద్వారా స్నేహసృష్టిని తయారుచేయాలి. ఎవరైనా స్నేహం ఇవ్వకపోయినా కానీ మాస్టర్ స్నేహస్వరూప ఆత్మలైన మీరు దాత అయ్యి ఆత్మికస్నేహాన్ని ఇస్తూ వెళ్ళండి. ఈరోజుల్లో అనేక జీవాత్మలు స్నేహం అంటే సత్యమైనప్రేమ కోసం దాహంతో ఉన్నారు. ఒక ఘడియ స్నేహం కోసం అంటే ఒక బిందువు కోసం దాహంతో ఉన్నారు. సత్యమైన స్నేహం కోసం అలజడి అయ్యి భ్రమిస్తున్నారు, సత్యమైన ఆత్మికస్నేహం కోసం వెతుకుతున్నారు. అటువంటి దాహంతో ఉన్న ఆత్మలకు తోడునిచ్చేవారు మాస్టర్ జ్ఞానసాగరులైన మీరే. మిమ్మల్ని మీరు అడగండి- ఆత్మలైన మీరందరు బ్రాహ్మణపరివారంలోకి పరివర్తన చేసింది, మిమ్మల్ని ఆకర్షితం చేసిన విశేష ఆధారం ఏమిటి? ఈ సత్యమైన ప్రేమ, తల్లి, తండ్రి యొక్క ప్రేమ, ఆత్మిక పరివారం యొక్క ప్రేమయే; ఈ ప్రేమ యొక్క ప్రాప్తియే మిమ్మల్ని పరివర్తన చేసింది. జ్ఞానం తర్వాత అర్థం చేసుకుంటారు కానీ మొదట ఆకర్షించేది - సత్యమైన నిస్వార్థమైన పరివారిక ప్రేమ. ఇదే పునాది కదా, దీని ద్వారానే అందరూ వచ్చారు కదా! విశ్వంలో కోటానుకోట్లకు అధిపతులైనవారు చాలామంది ఉన్నారు కానీ పరమాత్మ యొక్క సత్యమైన ప్రేమ కోసం దాహంతో ఉన్నారు ఎందుకు? కోట్లతో ఈ ప్రేమ లభించదు. వైజ్ఞానికులను చూడండి - అల్పకాలిక సుఖ సాధనాలు ఎన్నింటినో విశ్వానికి ఇచ్చారు కానీ ఎంత పెద్ద వైజ్ఞానికులలో అంతగా ఇంకా ఏదో పరిశోధన చేయాలి, ఇంకా ఏదో పరిశోధన చేయాలి.... అనుకుంటూ పరిశోధనలోనే నిమగ్నమై

Created by Universal Document Converter

ఉన్నారు, సంతుష్టత యొక్క అనుభూతి లేదు, ఇంకా ఏదో చేయాలి, ఇంకా ఏదో చేయాలి, దీనిలోనే సమయాన్ని పోగొట్టుకుంటున్నారు. వారికి పరిశోధనయే ప్రపంచం అయిపోయింది. మీవంటి స్నేహసంపన్న జీవితం యొక్క అనుభూతి లేదు. నాయకులను చూడండి! తమ కుర్చీని సంభాళించుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు. రేపు ఏమౌతుందో అనే చింతలో నిమగ్నమై ఉన్నారు. మరియు బ్రాహ్మణాత్మలైన మీరు సదా పరమాత్మ ప్రేమ యొక్క ఊయలలో ఊగుతున్నారు. రేపటి చింత లేదు. రేపటి గురించి చింత లేదు, మృత్యువు గురించి చింత లేదు. ఎందుకు? ఎందుకంటే మీకు తెలుసు - ఏది జరుగుతుందో అది కూడా మంచిది మరియు ఏది జరగాలో అది ఇంకా మంచిది. ఇలా మంచిది, మంచిది అంటూ మంచిగా అయిపోయారు.

బ్రాహ్మణజీవితం అంటే చెడుకి వీడ్కోలు ఇవ్వటం మరియు సదా అన్నీ చాలా మంచివి అని శుభాకాంక్షలు ఇవ్వటం. ఇలా చేసారా లేదా ఇప్పుడు వీడ్కోలు ఇస్తున్నారా? పాత సంవత్సరానికి వీడ్కోలు, క్రొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు ఇచ్చారు కదా! శుభాకాంక్షల కార్డులు చాలా వచ్చాయి కదా! చాలామంది పిల్లల శుభాకాంక్షల కార్డులు లేదా ఉత్తరాలు వచ్చాయి. బాప్‌దాదా అంటున్నారు - క్రొత్త సంవత్సరం యొక్క కార్డులు పంపించారు లేదా సంకల్పం చేసారు కానీ సంగమయుగంలో ప్రతి సెకను క్రొత్తది కదా! సంగమయుగం యొక్క ప్రతి సెకను శుభాకాంక్షల యొక్క కార్డులు పంపించకండి, అలా పంపిస్తే కార్డులను సంభాళించడమే కష్టం అయిపోతుంది. కనుక కార్డుకి బదులు రికార్డ్ పెట్టుకోండి - ప్రతి సెకను క్రొత్తదిగా అనుభవం చేసుకున్నానా? ప్రతి క్రొత్త సెకనులో క్రొత్త ఉత్సాహ,ఉల్లాసాలను అనుభవం చేసుకున్నానా? ప్రతి సెకను స్వయంలో ఏ నవీనత అంటే దివ్యత, విశేషతను అనుభవం చేసుకున్నారా? వాటికి శుభాకాంక్షలు చెప్పాలి. ఏదొక ఉత్సవం జరుగుతుంటే శుభాకాంక్షలు చెప్పుకుంటారు కదా! బ్రాహ్మణాత్మలైన మీకు అన్నింటికంటే పెద్ద ఉత్సవం ఏమిటి? ఉత్సవం అంటే సంతోషకర సమయం లేదా సంతోషకర రోజు. ఉత్సవంలో అన్నింటికంటే ముఖ్యంగా అందరు కలుసుకుంటారు. కలుసుకోవడమే సంతోషం. మీ అందరికీ ప్రతి సమయం పరమాత్మ మిలనం మరియు శ్రేష్ఠాత్మల మిలనం జరుగుతుంది కదా! అంటే ప్రతి సమయం ఉత్సవం అయ్యింది కదా! నాట్యం చేయండి, పాడండి మరియు తినండి - ఇదే ఉత్సవం. బ్రహ్మాబాబా యొక్క భండారీ నుండి తింటున్నారు అంటే బ్రహ్మాభోజనం తింటున్నారు. కుటుంబంలో ఉండేవారు తమ సంపాదనతో తినటం లేదు, సెంటర్‌లో ఉండేవారు సెంటర్ యొక్క భండారీ నుండి తినటంలేదు కానీ బ్రహ్మాబాబా యొక్క భండారీ నుండి మరియు శివబాబా యొక్క భండారీ నుండి తింటున్నారు. నా కుటుంబం, నా సెంటర్ అనకూడదు. కుటుంబంలో ఉంటున్నా నిమిత్తులు, బాబా శ్రీమతానుసారం నిమిత్తమయ్యారు, మరియు సెంటర్‌లో ఉంటున్నా కానీ అది బాబా సెంటర్, నాది కాదు. అనుకోవాలి. అందువలన శివబాబా యొక్క భండారీ మరియు బ్రహ్మాబాబా యొక్క భండారా - ఈ స్మృతి ద్వారా భండారీ కూడా నిండుగా ఉంటుంది. భండారా కూడా నిండుగా ఉంటుంది. నాది అనేది వస్తే భండారా లేదా భండారీలో వృద్ధి అనేది ఉండదు. ఏ కార్యంలో అయినా ఒకవేళ ఏదైనా లోపం లేదా లోటు వస్తే దానికి కారణం - బాబాది అనుకోవడానికి బదులు నాది అనే కల్తీ చేస్తున్నారు అందువలనే లోటు వస్తుంది. బంగారంలో కల్తీ కలిసినట్లు ఇక్కడ కూడా కల్తీ కలిస్తే లోటు వస్తుంది. బ్రాహ్మణజీవితం అంటే ప్రతి సెకను ఉత్సవం జరుపుకునే శుభాకాంక్షల యుగం.

Created by Universal Document Converter

అర్థమైందా! ఈరోజు మీరందరు మాటలకి అతీతంగా వెళ్తున్నారు మరియు మాటలకు అతీతమైన బాప్‌దాదాని మాటలలోకి తీసుకువస్తున్నారు. ఈ అభ్యాసం చాలా మంచిది - ఇప్పుడిప్పుడే మాటలలోకి రావాలి, ఏదైనా చర్చించుకుంటున్నా కానీ అటువంటి వాతావరణంలో కూడా మాటలకి అతీతం అవ్వాలి అని సంకల్పం చేయగానే సెకనులో మాటలకి అతీతంగా ఫరిస్తా స్థితిలో స్థితులైపోండి. ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే ఫరిస్తా అంటే మాటలకి అతీతమైన అవ్యక్తస్థితి. వాతావరణం చాలా మాటలతో ఉంది అందువలన మాటలకి అతీతం అవ్వడానికి సమయం కావాలి ఇలా అనకూడదు, ఇలా ఉండకూడదు. ఎందుకంటే అంతిమ సమయంలో నలువైపుల వ్యక్తుల యొక్క మరియు ప్రకృతి యొక్క అలజడి మరియు ధ్వనులు ఉంటాయి. అరవటం మరియు కదిలించటం - ఇదే వాతావరణం ఉంటుంది. అటువంటి సమయంలోనే సెకనులో అవ్యక్తఫరిస్తా నుండి నిరాకారి అశరీరి ఆత్మను అనే అభ్యాసం ఉండాలి. ఈ అభ్యాసమే విజయీగా చేస్తుంది. ఈ స్మృతి అంటే స్మరణయే విజయీమాలలోకి తీసుకువస్తుంది. అందువలన ఈ అభ్యాసం ఇప్పటినుండే చాలా అవసరం. వీరినే ప్రకృతిజీత్, మాయాజీత్ అంటారు. యజమాని అయ్యి కావాలంటే నోటి పాట పాడండి లేదా చెవుల ద్వారా వినండి ఒకవేళ వద్దనుకుంటే సెకనులో ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టేయండి. సగం స్టాప్ కాదు, ఫుల్‌స్టాప్. ఇదే బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం. స్నేహానికి గుర్తు - సమానంగా అవ్వటం. నాకే ఎక్కువ స్నేహం అని ప్రతి ఒక్కరు అంటున్నారు. ఎవరికి బ్రహ్మాబాబాపై ఎక్కువ స్నేహం ఉంది అని అడిగితే, అందరూ నాకే ఎక్కువ అంటారు కదా! ఎలా అయితే స్నేహంలో నాది ఎక్కువ అనుకుంటున్నారో అదేవిధంగా సమానంగా అవ్వటంలో కూడా తీవ్రపురుషార్థం చేయండి - నేను నెంబర్‌వన్ ఆత్మతో, దంపతపూసతో పాటు ఉండే పూసగా మాలలో గ్రుచ్చబడతాను అని. దీనినే స్నేహానికి బదులు ఇవ్వటం అంటారు. స్నేహంతో మధువనానికి పరుగు పెట్టటంలో తెలివైనవారు. అందరు త్వరత్వరగా పరుగుపెట్టుకుని వచ్చేశారు కదా! ఈ ప్రత్యక్ష స్వరూపాన్ని ఎలా అయితే చూపించారో అదేవిధంగా సమానంగా అయ్యే ప్రత్యక్షస్వరూపాన్ని చూపించండి. స్థానం చిన్నది కానీ హృదయం పెద్దది కనుక స్థానం లభించలేదు అని నిందించకండి. హృదయం విశాలంగా ఉంటే, ప్రేమ ఉంటే ఆ ప్రేమలో ఏ కష్టం కష్టంగా అనిపించదు. బాప్‌దాదా పిల్లల యొక్క కష్టం కూడా చూడలేకపోతున్నారు. యోగం చేయండి స్థానం తయారైపోతుంది.

నలువైపుల దేశవిదేశాలలో స్నేహంలో ఇమిడి ఉన్న శ్రేష్ఠాత్మల యొక్క చాలా చాలా సంకల్పాల ద్వారా, ఉత్తరాల ద్వారా, సందేశాల ద్వారా ఈ స్మృతిదినోత్సవం యొక్క లేదా క్రొత్త సంవత్సరం యొక్క ప్రియస్మృతులు బాప్‌దాదాకి వచ్చాయి. అందరి మనస్సు యొక్క మధురాతి మధురమైన పాట బాప్‌దాదా విన్నారు. రిటన్‌లో బాప్‌దాదా కూడా పిల్లలందరికీ మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలు అంటూ ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఎగురుతున్నారు మరియు తీవ్రగతితో ఎగురుతూ ఉండండి. మాయ యొక్క ఆటను ఆటగాడివలె చూస్తూ నడవండి. ప్రకృతి యొక్క పరిస్థితులను మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యి ఆటగా భావించి దాటేయండి. బాబా యొక్క చేయి మరియు తోడు అంటే శ్రీమతరూపీ చేయి మరియు దివ్యబుద్ధి యోగం రూపీ తోడుని సదా అనుభవం చేసుకుంటూ సమర్థంగా అయ్యి సదా పాస్‌విత్‌ఆనర్‌గా అవుతూ నడవండి. సదా స్నేహమూర్తి భవ! అనే వరదానాన్ని సదా స్మృతిస్వరూపంలో ఉంచుకోండి. ఈవిధమైన సర్వ స్నేహిమూర్తులకు, సదా మాస్టర్‌దాత ఆత్మలకు తల్లి, తండ్రి యొక్క శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter